సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,22 మే 2024

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్‌సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మంగళవారం కాకినాడ జేఎన్టీయూలోని సీవిల్ డీపార్టమెంట్ పీజీ బ్లాక్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్, పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్‌సుందర్ రెడ్డి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు- 2024లో పోలైన ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రిని జేఎన్టీయూలో నియోజకవర్గాలవారీగా ఆయా బ్లాకుల్లో సురక్షితంగా భద్రపరిచడం జరిగిందన్నారు. అదేవిధంగా కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లను జేఎన్టీయూలోని సీవిల్ డీపార్టమెంట్ పీజీ బ్లాక్ లోను, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లను ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్ రూముల వద్ద ఓట్లు లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని ప్రసంత వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన సూచించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

- జిల్లాలో విస్తృతంగా కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్లు
- ఎన్నికల నేపథ్యంలో అల్లర్లకు పాల్పడు వారిపై మరియు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా
- ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాల విడుదల క్రమంలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మాక ఘటనలకు తావులేకుండా చర్యలు
- ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యేంతవరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించినా అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు
- నిత్యంపుట్ పెట్రోలింగ్‌లు మరియు వాహన తనిఖీలు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, మధ్యం, మందు గుండు సామగ్రి అక్రమ నిల్వలపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగందని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓట్ల లెక్కింపురోజు మరియు ఫలితాల అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గొనడం చేయరాదని, కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని, ఎన్నికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, కేసులలో ఇన్వాల్వ్ అయిన,ఎక్కడో ఏదో జరిగిందని వచ్చిన అపోహాలను పరిగణలోనికి తీసుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఇతర సమస్యలుసృష్టించినలేదా ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా ఎస్పీఎస్.సతీష్‌కుమార్ తెలియజేసినారు .జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు తుని, ఏలేశ్వరం,జగ్గంపేటమరియు పెద్దాపురం పరిధిలలో కాకినాడ జిల్లా పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. సంబంధిత డిఎస్పీలు, సిఐ, ఎస్సై, క్విక్ రియాక్షన్ టీం కలిపి ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్డన్ & సెర్చ్‌లలో 2 కార్లు, 1 ఆటో మరియు 58 మోటారు సైకిళ్ళను చెక్ చేసి సీజ్ చేయడం జరిగింది. కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆయా ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో శాంతి భద్రతలు పరిరక్షణ మరియు వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేయు వారిని గుర్తించేందుకు ఫుట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీ మరియు కార్డన్ & సెర్చ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు పోలీస్‌శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుతున్నామని, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని పోలీసుశాఖ తెలియజేసింది.

ఆసందేశాలలో నిజం లేదు - జిల్లా ఎస్పీ

కాకినాడ, మేజర్ న్యూస్ : "ఎన్నికల లెక్కింపు రోజు మరియు ఫలితాల తరువాత కాకినాడ, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో హింసాత్మక ఘటనలు జరిగేందుకు అవకాశం వుంది" అంటూ సామాజిక మాధ్యమాల వేదికలలో వస్తున్న సందేశాలలోఏమాత్రం నిజం లేదని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వెల్లడించారు.గత రెండు రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో కాకినాడ జిల్లాలోని కాకినాడ పట్టణ మరియు పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో, ఎన్నికల ఫలితాలకు ముందు, అనంతరం హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం వుంది అంటూ నిఘా విభాగం నుండి ఎలక్షన్ కమిషన్ కు నివేదికలు వెళ్లాయని వస్తున్న వార్తల్లో నిజం లేదని జిల్లా ఎస్పీ ఈ ప్రకటన ద్వారా తెలియజేసారు. కాకినాడ జిల్లా పోలీసు శాఖలోని అధికారులు, సిబ్బంది గత 4 నెలలుగా, కేంద్ర పారా మిలటరీ బలగాల సమన్వయంతో పూర్తి స్థాయిలో గస్తీ నిర్వహించడం, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ సహకారాలతో సాదారణ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో చెదురుమదురు సంఘటనలు మినహా సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతి భద్రతలు పూర్తిస్థాయి అదుపులో వుండి, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిపించడంలో అహోర్నిశం పోలీసులు పాటుపడ్డారన్నారు.కాకినాడ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో, స్థానిక పోలీసులు నిత్యం ప్రజలతో మమేకం అవుతూ, ఎన్నికలకు ముందు తరువాత పరిస్థితులు అదుపులో ఉండేలా నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గతములో జరిగిన ఎన్నికలలో నేరములు చేసిన వారిని, సమస్యలు సృష్టించే వారిని మండల రెవిన్యూ అధికారి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు పెట్టి, తదుపరి నేరములు చేయకుండా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. దీనికి తోడు గొడవలు సృష్టించడానికి అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై పోలీసులు దృష్టి సారించడం జరిగిందని, వారిని బైండొవర్ చేయడం జరుగుతుందన్నారు.భారత ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారుల సూచనలను అనుసరిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది, శాంతిభద్రతలను పరిరక్షించే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇటువంటి వదంతులను వ్యాపింప చేస్తూ ప్రజలలో అపోహలు కలుగచేసే చర్యలు, నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేయడం మానుకోవాలని లేని యెడల చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

బోడసకుర్రులో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్

అల్లవరం, మేజర్ న్యూస్ : డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ కుమార్ ఆదేశాల మేరకు, అమలాపురం డిఎస్పీ ఎం.మహేశ్వరరావు పర్యవేక్షణలో, అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వీరబాబు ఆధ్వర్యంలో అల్లవరం ఎస్సై జి.హరీష్ కుమార్ మంగళవారం బోడసకుర్రు గృహ సముదాయంలో సిఎఎస్‌వో (కార్డన్ & సెర్చ్ ఆపరేషన్) నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా అనుమానస్పద వ్యక్తులను, చట్టావిరుద్ధమైన వాటిని సెర్చ్ చేయటం జరిగింది మరియు అవసరమైన డాకుమెంట్స్ లేని 16 బైకులను, 1 ఆటోను సీజ్ చేయటమైనది. అలాగే రాబోయే ఎలక్షన్ కౌంటింగ్ కు సంబందించి ప్రజలు ఎవ్వరు కూడా రెచ్చగొట్టే విదంగా వ్యవహరించ కూడదని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని, ఎటువంటి గొడవలకు వెళ్ళకూడదని హెచ్చరించడం జరిగింది.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాకు సంబంధించి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాలు మేరకు హింసాత్మక ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా కౌంటింగ్‌కి ముందు తర్వాత పూర్తి భద్రతా చర్యలు చేపడుతున్నారు.. ఈ నేపథ్యంలో కాకినాడ డి.ఎస్.పి హనుమంతరావు ఆదేశాల మేరకు కాకినాడ సిటీ లో ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎస్సై ఎం.సాగర్ బాబు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందితో (క్యూఆర్టి) క్విక్ రియాక్షన్ టీం ఏర్పాటు చేసి ముందస్తు చర్యగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు జరగకుండా పూర్తి భద్రతా చర్యలు చేపడుతున్నారు.

ఆర్.కె.రావుపేట లైబ్రరీలో ఘనంగా వేసవి శిక్షణా శిబిరాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : వేసవి శిక్షణ శిబిరాలు కార్యక్రమం ఆర్.కె.రావుపేట కాకినాడ లైబ్రరీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని లైబ్రేరియన్ కె.రమేష్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు డ్రాయింగ్ , దేశభక్తి గేయాలు, జానపద గేయాలు చెప్పడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమానికి సిహెచ్ చక్రవర్తి విచ్చేసారన్నారు. 10 గంటల నుండి 11 గంటల వరకు చెప్పడం కథలు రాయించడం, పద్యాలు చెప్పడం జరిగినదని, ఈ కార్యక్రమానికి జి.లక్ష్మి కుమార్ విచ్చేసారన్నారు. ఈ కార్యక్రమాలు లైబ్రేరియన్ కే.రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

లెక్కింపులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత

- రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : వచ్చేనెల నాలుగో తారీఖున జరగబోవు ఓట్ల లెక్కింపుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడికి అక్కడ భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంప చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులతో, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో జూన్ నెల నాలుగో తారీఖున జరగబోవు కౌంటింగ్‌పై రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్, అడిషనల్ ఎస్పీ జగదీష్ హెచ్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్న్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతము స్ట్రాంగ్ రూములలోప్రతిష్టాత్మకమైన 24×7భద్రత ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు.వచ్చేనెలనాలుగో తారీఖున ఓట్లు కౌంటింగ్ రోజున వివిధ మండలాల నుండి అభిమానులు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు ఏమండలంలో ఉన్నవారు ఆ మండలంలోని సెలబ్రేట్ చేసుకోవాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాల దగ్గరకు రాకూడదని ఆయన తెలిపారు.ఈవిషయం అభ్యర్థులకు సంబంధించిన ప్రతినిధులకు అదేవిధంగా అభిమానులకు ఫోన్ల ద్వారా మెసేజ్‌లు పెట్టాలని ఆయన తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరిగిందని అదేవిధంగా వచ్చే నెల 4వ తారీఖున జరగబోవు కౌంటింగ్ కూడా పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలకు ప్రతినిధులు సహకరించాలని ఆయన తెలిపారు రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ వచ్చే నెల నాలుగో తారీఖున జరుగు ఓట్ల లెక్కింపు కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా అతిక్రమించిన ఎడల అటువంటివారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కౌంటింగ్ రోజున ఎక్కడికి అక్కడ ఎటువంటి అవాంఛనీయసంఘటన జరగకుండా ప్రతిష్టాత్మకమైన భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని వివిధ మండలాల నుండి కౌంటింగ్ రోజున రంపచోడవరం డివిజన్ కేంద్రానికి రాకుండా ఆయా మండలాల్లోనే సెలబ్రేట్ చేసుకోవాలని పోటీలో ఉన్న అభ్యర్థులకు ఆయన తెలియజేయడం జరిగింది. ఎన్నికల సంఘం నిబంధనలు పోలీస్‌శాఖ అమలుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థులు పల్లాల లచ్చిరెడ్డి, బంగారు వెంకటేష్, ప్రతినిధులు కొమ్మిశెట్టి బాలకృష్ణ, శివకుమార్, పెంటపాటి అనంత మోహన్, జీ.తాతారావు, డిప్యూటీ తాసిల్దారులు ఎన్.వి.వి. సత్యనారాయణ, శివ, శ్రీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 24వ తేదీ నుండి జరుగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియేట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో ఇంటర్మీడియేట్, పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కో-ఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకూ ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-45 వరకూ జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 7,915 మంది విద్యార్థులు హాజరు కానుండగా, వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుండి 9-30 గంటల వరకూ పరీక్షాకేంద్రాలలోనికి అనుమతిస్తారని, విద్యార్థులు సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పరీక్షా కేంద్రాలకు రాకూడదని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎటువంటి అక్రమాలు జరుగకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులతో 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జెరాక్స్ సెంటర్లన్నిటినీ పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. వేసవి ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, ప్రథమచికిత్స అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమీషనర్లు, డియంహెచ్ఓ లకు సూచించారు. అలాగే పరీక్షా సమయంలో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరేందుకు వీలుగా ఆయా రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని ఆర్టిసీ అధికారులను ఆదేశించారు.అలాగే ఈ నెల 24 నుండి 31వ తేదీ వరకూ ఇంటర్మీడియేట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ మొదటి సంవత్సర పరీక్షలు, మధ్యాహ్నం 2-30 నుండి 5-30 వరకూ రెండవ సంవత్సర పరీక్షలు జరుగనున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 22,393 మంది విద్యార్థులు హాజరు కానున్న విద్యార్థుల కోసం జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకు చేపట్టిన రీతిలోనే ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఈ రెండు సప్లిమెంటరీ పరీక్షలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రశాంత, ఆదర్శ వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పేనాయక్, డిఈఓ పి.రమేష్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి జి.జి.కె. నూకరాజు, ఓపెన్ స్కూల్స్ డిసి సాయి వెంకట్ రామ్, కాకినాడ నగర ఎడిసి సిహెచ్.నాగనరశింహా రావు, డిఎంహెచ్ఓ డా.జె.నర్సింహనాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ యం.శ్రీనివాసరావు, ఎపిఈపిడిసిఎల్ ఈఈ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై ఎస్.శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సెక్షన్ 144 అమల్లో ఉందని, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని ర్యాలీ, ఆత్రేయపురం గ్రామాల్లో శాంతిభద్రతలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు సందర్భంగాఏవిధమైనఅవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యగా పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిందని, ఎవరైనా గుంపులుగా కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళేందుకుగానీ, ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు పెట్టేందుకు గానీ ఏవిధమైన అనుమతుల్లేవని ఎస్ఐ తేల్చి చెప్పారు. కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేసారు. శాంతిభద్రతలకు భంగం కల్గించేలా ఎవరు ప్రవర్తించినా ఎంతటివారైనాచట్టపరంగాచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.దొరరాజు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన జరగబోయే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి హింసలు జరగకుండా.చర్యలు చేపట్టేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. అనుమానితులనుఅదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎన్నికల అనంతరం హింసనివారణ చర్యలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంబేద్కర్ కోలసీమ జిల్లా రామచంద్ర పురం పోలీస్ స్టేషన్ పరిధిలో డి.ఎస్.పి. ఆధ్వర్యంలో సీ.ఐ దొరరాజు, ఎస్ఐ సురేష్ బాబు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్బంధ తనిఖీలు నిర్వహించారు.రౌడీషీటర్లు, అనుమానిత షీటర్లు, ఇతరుల ఇళ్లతో పాటు టిట్కో అపార్ట్మెంట్లను తనిఖీలు నిర్వహించారు. డాక్యుమెంట్స్ లేని 22 మోటార్ సైకిళ్లను స్వాధీన పరచుకున్నారు. అనుమానంగా ఉన్నవ్యక్తులను ఐరిష్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ దొరరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజన వితరణ

కాకినాడ,మేజర్‌న్యూస్ : రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్‌కార్యాలయంలో దివంగతఅడబాలసత్య నారాయణ వర్ధంతిని పురస్కరించుకుని వృద్ధులకు భోజన వితరణ జరిగింది.ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతిఅధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ మనకుటుంబాల పూర్వీకులను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆ దిశగా వారి కుమారులు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా వృద్ధులకు భోజన వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, సత్యనారాయణ, రేలంగి బాపరాజు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సంపద నిలయాలు గ్రంథాలయాలు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : జ్ఞాన సంపద నిలయాలు గ్రంథాలయాలని, నిరంతరం గ్రంథాలయాల్లో పఠన ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, జ్ఞాన సంపద పొందెందుకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, సమాజంలో వారి పాత్ర, చెడు అలవాట్లు కు దూరంగా ఉండడం, మంచి ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సూత్రాలు, గ్రంథాలయ పఠన వలన ఉపయోగాలు గురించి వివరించారు. గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తక పఠనం, క్రాఫ్ట్, నీతి కథలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి తమ్మ నమశ్శివాయ, సచివాలయం మహిళా పోలీసు, సిబ్బంది పాల్గొన్నారు.

నృసింహ స్మరణతో అన్ని పొందవచ్చు

- యాతగిరి మద్వేష్

కాకినాడ, మేజర్ న్యూస్ : నృసింహ జయంతి సందర్భంగా స్థానిక గోదారిగుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రామా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో మంగళవారం నాడు విశేష పూజా కార్యక్రమాలు మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొలుత నృసింహ విగ్రహానికి మరియు సాలిగ్రామాలకు విశేష అభిషేకాలను నిర్వహించారు. అనంతరం నృసింహ హవానం పేరిట కార్యక్రమాన్ని సుమారు రెండు గంటల పాటు మద్వేష్ చేశారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు డాక్టర్ యాతగిరి పరశురామ్ మాట్లాడుతూ నరసింహ నామస్మరణతో మనం అంది పొందగలమని అన్నారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ సువర్ణ కరములచే బెంగళూరు నగరంలో అతి పెద్ద నరసింహ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి 12 సంవత్సరాలు పూర్తయిందని, ఈ విగ్రహ ప్రతిష్టాపన సమయములో దేశంలో ఉన్న ప్రముఖ నృసింహ క్షేత్రాలుకు చెందిన సుమారు 60 ప్రాంతాల నుండి తీసుకువచ్చిన విశేష పదార్థాలను నిక్షిప్తం చేసి వాటిపైన శ్రీ నృసింహ స్వామివారిని ప్రతిష్టించారని, ఎంతో మహిమతో నేడు భక్తులకు స్వామివారి ఆశీస్సులను శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ మంత్రాక్షతలతో ఆశీర్వదిస్తున్నారని పరశురామ్ చెప్పారు. ఇంతటి మహిమాన్విత కలిగిన దివ్య క్షేత్రంగా బెంగళూరు ఉత్తరాది మఠం నరసింహ దేవస్థానాన్ని ప్రతిఒక్కరూ దర్శించుకోవలసిన అవసరం ఉందన్నారు. మాధ్వ పురోహితులు యాతగిరి మాద్వేష్ మాట్లాడుతూ నరసింహ నామస్మరణతో మనం అన్ని పొందగలమని అందుకు గురువుల అనుగ్రహం కూడా ఎంతో అవసరమని చెప్పారు. కోవిడ్ సమయంలో నృసింహ నామ స్మరణ మరియు జపాన్ని దేశమంతా శ్రీ సత్యాత్మ తీర్థ స్వామిజి స్వీయ పర్యవేక్షణలో భక్తులందరూ దీక్షతో చేశారని దాని ఫలితమే ఉపద్రవాన్ని తగ్గించడమే కాక మనమందరము ఆరోగ్యంగా జీవిస్తున్నామన్నారు. ఆ సమయములోనే మైసూర్ ఉత్తరాది మఠంలో ధన్వంతరి రూప పరమాత్మ అద్భుత విగ్రహాన్ని స్వామీజీ ప్రతిష్టించి మానవ లోకానికి ఎంతో సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామిని అర్చించిన వారందరూ ఇహలోకములో సౌభాగ్యాన్ని పరలోకంలో భగవంతుడు సాన్నిధ్యాన్ని పొందారని అనేక ఉదాహరణలతో మద్వేష్ వివరించారు. యజమానుల గోత్రనామాలతో పూజ హెూమాది కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. కలియుగంలో నరసింహ నామస్మరణ ఎంతో అవసరమని చెప్పారు. పూర్ణాహుతి కార్యక్రమాన్ని పరశురాం తుంగమణి దంపతులు నిర్వహించారు. నరసింహ భక్తి గీతాలను అమూల్య రుక్మిణి, మౌనిక లు ఆలపించారు. కార్యక్రమంలో ప్రసాద మూర్తి రఘోత్తమ, లక్ష్మీకాంత్, రమామణి, దీక్షితలు పాల్గొని ప్రదక్షిణాది కార్యక్రమాలు చేశారు.

పెరవలి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెరవలి,మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించాము అని గ్రంథాలయ అధికారి కే వెంకటేశులు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పౌర గ్రంథాలయ శాఖ వారి ఉత్తర్వులు ప్రకారం మే 17వ తేదీ నుండి ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు మే 21వ తేదీ మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు కథల నేర్పించడం చదివించడం డ్రాయింగ్ మరియు వివిధ కార్యక్రమంలో విద్యార్థులకు నైపుణ్యత నేర్పించడం జరిగినది అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు సమ్మర్ క్లాసులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని గ్రంథాలయాధికారి కే వెంకటేశులు కోరారు.

శ్రీ రామ కృష్ణ సేవా సమితి కానూరు వారి వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుక

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడుపల్లి గ్రామంలో శ్రీ శారదా నివేదిత బాల వికాస్ భవన్ లో మే 21వ తేదీ మంగళవారం శ్రీ రామకృష్ణ సేవా సమితి కానూరు వారి వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుక అత్యంత వైభవం గా జరిగింది. ఈ వేడుక లో యోగ, ప్రార్థనా శ్లోకాలు, పద్యాలు, నీతి శ్లోకాలు భక్తి పాటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతి ప్రధానోత్సవం నడుపల్లి గ్రామ పెద్దలు అన్నమ రెడ్డి రవీంద్ర నాథ్ చౌదరి , అమరేశ్వర రావు, దివిలి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా జరిగింది. గిరి వెంకట రత్నం మాస్టారు మాట్లాడుతూ వినయ, విధేయతలు నేటి తరానికి నేర్పిస్తున్న శ్రీ రామ కృష్ణ సేవా సమితి ఓర్పును కొనియాడారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లి తండ్రుల ప్రోత్సాహం తోనే మేము ఈ విద్యా కార్యక్రమాలు చేయగలుగు తున్నామని శ్రీ రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు చామర్తి సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరానికి సేవలు అందించిన బాపట్ల వాస్తవ్యులు జ్యోత్స కి , తణుకు వాస్తవ్యులు సత్యనారాయణ రాజు కి, గోపాల్ రెడ్డి కి, అక్కింశెట్టి రాంబాబు కి కార్యదర్శి ప్రసాద్ రాజు ధన్యవాదములు తెలిపారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదు

- మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారులు ప్రజారోగ్య విభాగం కార్మికులు, సిబ్బంది, నిర్లక్ష్యం వహించరాదని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి హెచ్చరించారు. పట్టణ పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలో కట్టమూరు పుంతలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని ఎప్పటికప్పుడు సుందరంగా ఉంచాలని, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, డోర్ టు డోర్ కలెక్షన్ చేపట్టి చెత్తను (తడిచెత్త, పొడిచెత్త) డంపింగ్ యార్డ్‌కు చేర్చాలని, ఆమె ఆదేశించారు. దీనిలో భాగంగా పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణ పనులు పరిశీలించి, శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నీతి కథలపై అవగాహన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మంగళవారం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వాట్సప్ ద్వారా పంపించిన నీతి కథలు వినిపించడం, పుస్తక సమీక్ష చేయడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించి, స్పోకెన్ ఇంగ్లీష్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలుగు అధ్యాపకులు టి.సుబ్బారావు తెలుగులో నీతి పద్యాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- నిందితులను శిక్షించాలంటూ రోడ్డుపై బైఠాయించిన స్థానికులు

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణం అగ్రహారం నంది బొమ్మ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విగ్రహం ధ్వంసం విషయం తెలుసుకున్న స్థానిక కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా రోడ్డుపై బైఠాయించారు. స్థానిక నాయకులు వజ్రపు వీరేష్, వజ్రపు బాబి, బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు రూరల్ సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్సై వెంకటేష్, పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్, గొల్లప్రోలు ఎస్సై బాలాజీ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి పాల్పడిన వారిని అతి త్వరలోనే పట్టుకుంటామని, దోషులెంతటి వారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో స్థానిక కాలనీవాసులు నిరసన విరమించారు. ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసినివాళులర్పించారు. గొల్లప్రోలు పిఠాపురం ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

కొచ్చర్లకోట రామరాజు కీర్తనలను పుస్తక రూపంలో తీసుకొచ్చేలా చూడాలి

- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

కాకినాడ, మేజర్‌న్యూస్ : కొచ్చర్లకోట రామరాజు కీర్తనలను పుస్తక రూపంలో తీసుకొచ్చేలా చూడాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. కొచ్చర్లకోట రామరాజు చారిటబుల్ ట్రస్ట్‌న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సూర్య కళామందిర్‌లో కొచ్చర్లకోట రామరాజు జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాగంటి కోటేశ్వరరావు,ఆర్ఎస్ఎస్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు వారణాసి రామ్ మాధవ్, నార్త్ ఈస్ట్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీవీఎస్ఎన్ఎల్ మూర్తి, మధురపూడి సుందర స్వామీజీలు హాజరయ్యారు. ట్రస్ట్ చైర్మన్ కొచ్చర్లకోట ప్రభాకర్ సుందర్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రయోజనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు చేతులమీదుగా కొచ్చర్లకోట రామరాజు కీర్తనలను ఆన్‌లైన్ వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ కీర్తనలకు భగవంతుడు సైతం ప్రీతి పొందుతాడని అందుకు అనేకమంది వాగ్గేయకారులే నిదర్శనం అన్నారు. దేవతామూర్తులు సైతం సంగీతాన్ని గానం చేస్తూ ఉండడం చూస్తుంటామన్నారు. కొచ్చర్లకోట రామరాజు వంటి వాగేయకారుడు కోనసీమవాసిగా ఎందరో సంగీత విద్వాంసులను తయారుచేసిన గొప్ప విధిషీమణిగా పేర్కొన్నారు. సుందర స్వామీజీ మాట్లాడారు. అనంతరం అతిథులను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా పెద్దాడ సూర్య కుమారి శిష్యాబృందం రామరాజు కీర్తనలపించి అలరింపజేశారు. కార్యక్రమంలో అనేకమంది నగర ప్రముఖులు సంగీత విద్వాంసులు తదితరులు హాజరయ్యారు.

గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంలో కోడ్ ఉల్లంఘన

- చైర్ పర్సన్ చాంబర్లో వైసీపీ కార్యకర్త బర్త్ డే వేడుకలు

- క్రిమినల్ కేసు పెట్టాలని ఆర్వో ఆదేశం

- కోడ్ ఉల్లంఘించిన చైర్మన్ భర్తతో సహా ఆరుగురుపై కేసు నమోదు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : ఎన్నికల నియమావళి అమలులో ఉండగా గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంలో వైసీపీకి చెందిన ఒక కార్యకర్త జన్మదిన వేడుకలు నిర్వహించడంపై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినవారిపై తక్షణం చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు నేపథ్యంలో చైర్ పర్సన్ భర్తతో సహా ఆరుగురుపై కేసు నమోదు చేయాలని నగర పంచాయతీ కమిషనర్ మంగళవారం లిఖితపూర్వకంగా గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళిని బేఖాతరు చేస్తూ దీపు అనే వైసీపీ కార్యకర్త పుట్టినరోజు వేడుకలు చైర్ పర్సన్ భర్త గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి (రాము) ఆధ్వర్యంలో చైర్ పర్సన్ చాంబర్లో ఘనంగా నిర్వహించారు. శ్రీరామచంద్రమూర్తి కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించడంపై జనసేన నాయకులు నగర పంచాయతీ కమిషనర్ తోపాటు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీనిపై కమిషనర్ రవికుమార్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఆరుగురుపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చైర్ పర్సన్ లేకుండానే గడచిన కొన్ని సంవత్సరాలుగా ఆమె భర్త రాము ఇష్టానుసారంగా చైర్ పర్సన్ చాంబర్‌ను వాడుకోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే అనధికారికంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చైర్ పర్సన్ చాంబర్ తెరిచిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై కూడా వేటు పడినట్లు సమాచారం.

పారిశ్రామిక శిక్షణా సంస్థలలో నూరు శాతం సీట్ల భర్తీకి..

-జిల్లా స్థాయి సమన్వయ శాఖల సహకారం అవసరం

-జిల్లా ఉపాధి కల్పన అధికారి కే.హరిశ్చంద్ర ప్రసాద్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రయివేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో నూరు శాతం సీట్ల భర్తీ చేసే విధంగా పక్కా ప్రణాళికతో సమన్వయ శాఖల సహకారం ఎంతో అవసరమని జిల్లా ఉపాధి కల్పన అధికారి కే. హరిశ్చంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం బొమ్మూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లో నూరు శాతం సీట్ల భర్తీపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి కే. హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రయివేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో నూరు శాతం సీట్ల భర్తీ చేసే విధంగా పక్కా ప్రణాళికతో సమన్వయ శాఖల సహకారం ఎంతో అవసరమన్నారు. ఐ.టి.ఐ. లో పాస్ అయిన విద్యార్థులకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే విధంగాను, మరియు స్వయం ఉపాధి పొందే విధంగాను, జిల్లాస్థాయి సమన్వయ కమిటీ పక్కా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ఎంతో అవసరం అన్నారు. ఈ జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని రాష్ట్ర ఉపాధి కల్పన మరియు శిక్షణా శాఖ కార్యదరిని మరియు సంచాలకులు వారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్,జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి, ఎల్ డి ఎం, ప్రభుత్వ ఐ టి ఐ ల కన్వీనర్ మరియు ప్రిన్సిపాల్, జిల్లా ప్రవేటు ఐ టి ఐ ల అధ్యక్షులు, కార్యదర్సులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నిలుపుదలపై ఈసీ స్పందించాలి

-రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలుపుదల ప్రకటనపై ఎలక్షన్ కమిషన్ తక్షణం స్పందించాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు.

మంగళవారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెహ్రూ మాట్లాడారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం తెలపడం బాధాకరమన్నారు. దాదాపు 1500 కోట్లు బకాయిలు ఉండిపోవడం తో వారు సేవలు నిలుపుదల చేస్తామంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతో ముఖ్యమని దాన్ని కొనసాగించడం ఎంతో అవసరమన్నారు. ఎన్నికల ఫలితాలకు ఇంకా పది రోజులు పైగా సమయం ఉండడంతో ఇటువంటి తరుణంలో నెట్వర్క్ ఆస్పత్రులు మానవతా దృక్పథంతో ఆలోచించి సేవలు కొనసాగించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు వాయిదాల్లో పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని నెహ్రూ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, కందుల బాబ్జి, సూతి శ్రీను, మంచి కంటి శ్రీను, పాలిశెట్టి సతీష్, తదితరులు ఉన్నారు.

తీపరి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడుపల్లి గ్రామంలో శ్రీ శారదా నివేదిత బాల వికాస్ భవన్ లో మే 21వ తేదీ మంగళవారం శ్రీ రామకృష్ణ సేవా సమితి కానూరు వారి వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుక అత్యంత వైభవం గా జరిగింది. ఈ వేడుక లో యోగ, ప్రార్థనా శ్లోకాలు, పద్యాలు, నీతి శ్లోకాలు భక్తి పాటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతి ప్రధానోత్సవం నడుపల్లి గ్రామ పెద్దలు అన్నమ రెడ్డి రవీంద్ర నాథ్ చౌదరి , అమరేశ్వర రావు, దివిలి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా జరిగింది. గిరి వెంకట రత్నం మాస్టారు మాట్లాడుతూ వినయ, విధేయతలు నేటి తరానికి నేర్పిస్తున్న శ్రీ రామ కృష్ణ సేవా సమితి ఓర్పును కొనియాడారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లి తండ్రుల ప్రోత్సాహం తోనే మేము ఈ విద్యా కార్యక్రమాలు చేయగలుగు తున్నామని శ్రీ రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు చామర్తి సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరానికి సేవలు అందించిన బాపట్ల వాస్తవ్యులు జ్యోత్స కి , తణుకు వాస్తవ్యులు సత్యనారాయణ రాజు కి, గోపాల్ రెడ్డి కి, అక్కింశెట్టి రాంబాబు కి కార్యదర్శి ప్రసాద్ రాజు ధన్యవాదములు తెలిపారు.

పుస్తక పఠనంతో వినోదంతో పాటు విజ్ఞానం

పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు శాఖా గ్రంథాలయంలో మే 21వ తేదీ మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చదివించడం కథలు వినిపించడం జరిగినది. రిసోర్స్ పర్సన్ మిర్యాల ప్రియాంక విద్యార్థులకు మ్యాథమెటిక్స్ మరియు ఇంగ్లీష్ వర్డ్స్ డిక్టేషన్ మరియు జనరల్ నాలెడ్జ్ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. విరామ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ పంచడం జరిగినది ఇన్నర్ గేమ్స్ ఆడించడం జరిగినది అని లైబ్రరీఎన్ పెచ్చేటి జయలక్ష్మి తెలియజేశారు.

అన్నవరప్పాడు వెంకన్న ఉత్సవాల్లో సామూహిక కుంకుమార్చన

పెరవలి,మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ అలిమేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు లో భాగంగా మూడవరోజు మే 21వ తేదీ మంగళ వారం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వ హించారు. పూజలో పాల్గొన్న మహిళలకు గాజులు అమ్మవారి వస్త్రము పూజా ద్రవ్యాలను ఆలయ అధికారులు అందించారు.ఈసందర్భంగాఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభమై రెండు రోజులు పూర్తయాత్యయని మూడోరోజు ఈ కుంకుమార్చనతోపాటు సదస్యంఅనే కార్యక్రమంలో మహదాశిర్వాచనంనిర్వహి ంచామన్నారు. ఈ ఉత్సవాలు ఐదు రోజులు శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆచార్యపమున శ్రీ వాడపల్లి శేషాచార్యులు బ్రహ్మోత్సవమున స్వామివారి కార్యక్రమాలు జరుపుతున్నామని తెలియజేశారు.

భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులకు మజ్జిగ, ప్రసాద, అన్నప్రసాద వితరణ చేశారు విచ్చేసిన భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది జగన్ పులపర్తి బాబి మరియు ఇతర దేవాలయాల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది చక్కటి ఏర్పాట్లు చేశారు.

కృష్ణబాబు మృతి తీరని లోటు

- హోమంత్రి తానేటి వనిత దిగ్భ్రాంతి

గోపాలపురం, మేజర్ న్యూస్ : కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు మృతి పట్ల హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన హోంమంత్రి తానేటి వనిత కృష్ణ బాబు మరణం వ్యక్తిగతంగా తనకు, తమ పార్టీకి తీరని లోటని ఆమె అన్నారు. తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీ రావుతో కృష్ణ బాబుతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఎమ్మెల్యే పనిచేసిన సమయంలో నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వైసీపీ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తనను ఎంతో కలచివేసిందని అన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి స్థానిక నాయకులు నిర్వహించారు. చింతూరు మెయిన్ సెంటర్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అలీ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహనీత అని పేర్కొన్నారు. పార్టీ తరఫున ఘన నివాళి అర్పించారు. చింతూరు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్.కె. అహ్మద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి, మధు, బొక్కిలి ప్రసాద్, సోడి రామకృష్ణ, శ్రీను, షేక్ అక్బర్ అలీ పాల్గొన్నారు.

కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

- ధ్యానం శరీరం, మనస్సులను దాటేందుకు ఒక శాస్త్రీయ సాధనం - డా. అడ్డాల

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక రాజేశ్వరినగర్‌లో ఉన్న బీ స్ట్రాంగ్ ఫిట్నెస్‌సెంటర్‌లోకాకినాడఐడిఎఆధ్వర్యంలోప్రపంచధ్యానం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాకినాడ ఐడిఎ సభ్యులు మరియు ప్రజలు ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల వరకు యోగా శిక్షక గురువులురామ్‌ఆధ్వర్యాన ధ్యాన సాధన చేసారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా నాగేంద్ర మాట్లాడుతూ ధ్యానం అనేది వేల సంవత్సరాలనాటి పురాతన అభ్యాసం అని, ఏ వయస్సు వారయినా ఈ ప్రక్రియని అభ్యసించవచ్చని, ఈ అభ్యాసం మెదడు ఆరోగ్యానికి మరియు మొత్తం శరీర శ్రేయస్సుకు ప్రయోజనాలను కలిగి ఉంటుందని అన్నారు.రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ధ్యానం చేయడం వలన ఆందోళన లేదా ఒత్తిడి స్థాయిలను తగ్గించడం ద్వారాఒక వ్యక్తికి ప్రయోజనం చేకూరుస్తుందని, ధ్యానం మనస్సును శాంతపరుస్తుంది మరియు బలమైన భావోద్వేగాలు తలెత్తకుండా నిరోధిస్తుంది అని, కాబట్టి క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ద్వారా ఆనందకరమైన మరియు ప్రశాంత జీవనాన్ని ఆస్వాదించగలమని తెలిపారు. ధ్యానంలో ప్రధానంగా రెండు శైలులు ఉన్నాయని, ఫోకస్డ్-అటెన్షన్ మెడిటేషన్ - ఇది ఒకే వస్తువు, ధ్వని, ఆలోచన లేదా దృశ్యంపై దృష్టి పెట్టడం.ఈధ్యాన రకం శ్వాస విధానాలు లేదా మంత్రం లేదా ప్రశాంతమైన ధ్వని లేదా చిత్రంపై దృష్టి పెడుతుంది అని, రెండవది ఓపెన్-మానిటరింగ్ మెడిటేషన్ - ఈ టెక్నిక్‌లో పర్యావరణం యొక్క అన్ని అంశాల గురించి విస్తృత అవగాహన మరియు మీ ఆలోచన ప్రక్రియకు శిక్షణ ఉంటుందని, ధ్యానం నిరంతరం అభ్యసించినట్లయితే మనకు ఆందోళన, డిప్రెషన్ లేదా పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పిటిఎస్‌డి) ఆలోచనలు తగ్గి, ఏకాగ్రత మరియు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మెరుగుపడుతుంది అని, మానసిక ఆరోగ్యం మరియు శరీరం యొక్క ఆరోగ్యంపై బలమైన ప్రభావాన్ని చూపుతుంది అని, మంచి నిద్ర, అధిక రక్తపోటు మరియు గుండె పనితీరు మరియు మరెన్నో ఆరోగ్య లక్షణాలను మెరుగుపరుస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంకీర్త్, డా. పద్మావతి, డా. చైతన్య, డా. అఖిల, డా. సిరాజ్, బి స్ట్రాంగ్ ఫిట్నెస్ సభ్యులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా నిలుపుదల

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా కొరకు సామర్లకోట నుండి శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్ నకు వచ్చు పైప్ లైను పై లీకు ఏర్పదినందున, నీటి వృదా అరికట్టుటకు మరియు పైపు లైను లీకును ఆపుటకుగాను తేదీలు. 23-05-2024, 24-05-2024, 25-05-2024 (మూడురోజులు) కొన్ని ప్రదేశములు మంచినీటి సరఫరా నిలుపుదల చెయ్యబడునని నగరపాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీరు ఒక ప్రకటనలో తెలియజేశారు. సదరు ఫిల్టరేషన్ నుండి మంచినీటి సరఫరా జరుగు రిజర్వాయిర్లు శశికాంత్ నగర్, శ్రీవిద్య కాలనీ (డి-మార్ట్), భాస్కర్ నగర్ దుమ్ములపేట, సాంబమూర్తి నగర్, ఎ.ఎం.జి., శ్రీనివాస బ్యాంకు కాలనీ, గైగోలపాడు (1 నుండి 13, 49 మరియు 50 వార్డులు) ఏరియాలలో తేది.23-05-2024న ఉదయం నుండి 25.05.2024 సాయంత్రం వరకు మంచినీటి సరఫరా నిలుపుదల చెయ్యబడును. కావున ప్రజలు ముందుస్తుగా మంచినీటిని నిల్వ చేసుకుని నగరపాలక సంస్థకు సహకరించవలసినదిగా కోరారు. మంచినీరు అత్యవసరమైనచో నీటి సరఫరా ట్యాంకర్లు ద్వారా పంపుటకుగాను 9849906507, 9959799138, 9676770461, 9848471415 నెంబర్లుకు సంప్రదించాలని తెలియజేశారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ పరిశీలించిన ఆర్వో

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు మంగళవారం ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించారు. రోజువారీ తనిఖీలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసామన్నారు. కేంద్ర, రాష్ట్ర పోలీస్ విభాగాలు స్ట్రాంగ్ రూముల భద్రతను పర్యవేక్షిస్తాయన్నారు. అలాగే కౌంటింగ్ సెంటర్ వద్ద చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆర్వో చెప్పారు. ఆయన వెంట పలువురు ఎన్నికల విభాగానికి చెందిన సిబ్బంది ఉన్నారు.

రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ గా నియామకం పొందిన భాస్కరరావుకు జిల్లా ఎస్పీ అభినందన

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ అర్మ్డ్ రిజర్వులో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేయుచున్న వావిలపల్లి భాస్కరరావు ఇటీవల సబ్ ఇన్స్పెక్టర్‌ల నియామకంలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సెలెక్ట్ అయినందుకు కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వావిలపల్లి భాస్కరరావుని ప్రత్యేకంగా అభినందించి సత్కరించినారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ వావిలపల్లి భాస్కరరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురం గ్రామం నుండి 2018 వ సంవత్సరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లలో ఎఆర్ పిసి గా సెలెక్ట్ అయి, అప్పటి నుండి విధులు నిర్వర్తిస్తూ మరల ఆర్ఎస్ఐ గా సెలెక్ట్ అయినట్లు చెప్పినారు, సదరు పిసి కి అభినందనలు తెలుపుతూ, మరిన్ని విజయాలు సాధించి, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ (ఎఆర్) బి.సత్యనారాయణ, జిల్లా పరిపాలన అధికారి ఎం.శివరామరాజు, ఎఆర్ ఆర్ఐ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

దొమ్మేరు గ్రామంలో పశువైద్యశిబిరం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : రైతులు సాగు చేసే పంటలకు పాడి తోడైతే ఆర్థిక అభివృద్ధి దిశగా రైతులు లక్ష్యాలను సాధించవచ్చునని పశు వైద్యులు డా. గిరీష అన్నారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కళాశాల, రాజమండ్రి అసోసియేట్ డీన్ డా.కె.వి రమణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా దొమ్మేరు గ్రామంలో ఐదవ రోజు పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పశు వైద్యులు డా. గిరీష మాట్లాడుతూ వ్యవసాయానికి పాడిని జోడించినట్లయితే మంచి దిగుబడి సాధించవచ్చని అన్నారు. పాడి పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. పాడి పశువుల ఆవాసాన్ని హెడ్ టు హెడ్ పద్ధతిలో ఏర్పరచినట్లయితేవ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చన న్నారు. మహిళా రైతు భారతి పశుశాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలోఎన్ ఎస్ ఎస్ అధికారులు డా.కె.దక్షిణ మూర్తి,డా .సి. హెచ్.సునీత,డా చైతన్య,డా.ఉమామహేశ్వరి, గ్రామస్తులు మరియు వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఆరవ రోజు మే 21వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఆరవ రోజు మంగళవారం ఉదయం 29,904 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,087 మంది పరీక్షకు హాజరయ్యారని, 1817మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 93.92శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 30,518 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,895 మంది పరీక్షకు హాజరయ్యారని, 1623మంది గైర్హాజరు కాగా మొత్తం 94.68శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 60,422మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 56,982మంది పరీక్షకు హాజరయ్యారని, 3440మంది గైర్హాజరు కాగా 94.31శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఆరవ రోజు మంగళవారం ఉదయం 597 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 581 మంది పరీక్షకు హాజరయ్యారని, 16మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 97.32శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 920 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 897 మంది పరీక్షకు హాజరయ్యారని, 23మంది గైర్హాజరు కాగా మొత్తం 97.50శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1,517మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1,478మంది పరీక్షకు హాజరయ్యారని, 39మంది గైర్హాజరు కాగా 97.43శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు.

5 వరకు బాణాసంచా తయారీ, వినియోగంపై నిషేధాజ్ఞలు

ఏలూరు,మేజర్న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ మరియు ప్రకటనలో గెలుపొందిన అభ్యర్థులు వారి మద్దతుగా విజయోత్సవాలు నిర్వహించే క్రమంలో బాణాసంచా కాల్చడం వాటివల్ల తలెత్తే వివిధ పరిణామాలను దృష్టిలో వుంచుకొని జిల్లా ఎస్పీ వారి నివేదిక మేరకు ఏలూరు జిల్లా వ్యాప్తంగా బాణాసంచా తయారీ, రవాణా, విక్రయాలపై జూన్ 5వ తేదీవరకు తాత్కాలిక నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేశారు. శాంత భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడం మూలంగా తలెత్తే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈమేరకు నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధాజ్ఞలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా,బాణాసంచా కాల్చడం, తయారీ, రవాణాలను నిలుపుచేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం,రెవిన్యూడివిజనల్ అధికారులను, జిల్లాలోనితహశీల్దార్లనుజిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.

కనీస ధరలు రాక నష్టాల్లో కొబ్బరి రైతులు

- కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్

ఏలూరు,మేజర్న్యూస్: కొబ్బరికాయలకు కనీస ధరలు రాక రాష్ట్రంలోని కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొబ్బరి రైతులకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు రావడం లేదని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏలూరు అన్నే భవనం లో కొబ్బరి రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. 1000 కొబ్బరికాయలకు రూ.8 వేలు మాత్రమే ధర వస్తోందన్నారు. వెయ్యి కాయలు కోసి గుట్టగా వేయడానికి రూ.3 వేలు ఖర్చవుతుందని చెప్పారు. తెగుళ్లు వలన దిగుబడులు బాగా తగ్గిపోయాయని తెలిపారు.

5 వరకు డ్రోన్లతో చిత్రీకరణ నిషేధం

ఏలూరు,మేజర్న్యూస్: ఈవిఎంలు భద్రపరచిన ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో డ్రోన్లతో వీడియో,ఫొటోలు చిత్రీకరణ నిషేధిస్తూ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్‌రూమ్ పరిధిలో మూడంచెల భద్రతఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ప్రాంతాన్ని ఈనెల 20వ తేదీ నుంచిజూన్5వ తేదీ వరకు నోఫ్లైజోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు.ఈనిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగాపోలింగ్‌కు వినియోగించిన ఈవిఎంలు, వివిప్యాట్‌లు భద్రపరచిన వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం, చుట్టుప్రక్కల ఎటువంటి డ్రోన్లు ఎగరకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంది

-రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు - ఎస్సై వెంకయ్య

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : జూన్ 4 వరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజవొమ్మంగి ఎస్ఐ ఎస్ వెంకయ్య హెచ్చరించారు. సోమవారం రాత్రి స్థానిక గాంధీ సెంటర్ వద్దసీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్సై వెంకయ్య గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ అయిపోయింది కదా అని గ్రామాల్లో రచ్చబండలు ,కిల్లీ కొట్లు, సెలూన్ షాపులు వద్ద ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే అటువంటి వారిపై ఎలక్షన్ కమిషనర్, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు చాలా సీరియస్ గా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ అయిన తర్వాత మాచర్ల, తిరుపతి పద్మావతి యూనివర్సిటీ ల వద్ద జరిగిన ఇనిస్టెంట్ లే ఇందుకు కారణమన్నారు. స్థానిక ప్రజలు నాయకులు ఎలక్షన్ శాంతియుతంగా ప్రశాంతంగా జరగడానికి అధికారులకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలానే జూన్ 4 కౌంటింగ్ రోజు ఆ తర్వాత రోజు ప్రజలు నాయకులు అధికారులకు సహకరించి గ్రామానికి, మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. అలానే మీ దృష్టికి ఎవరైనా అల్లర్లుసృష్టించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లయితే పరిస్థితులు చక్కదిద్దడం జరుగుతుందని ఎస్సైవెంకయ్య తెలిపారు. అలానే పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, కాన్ లలో పెట్రోల్ పోయడం ప్రస్తుతం నిషేధించడం అయినదని వాహనాలలో మాత్రమే పెట్రోల్ పోస్తారని ఎవరైనా లూజ్ పెట్రోల్ పోయాలని తగాదాలకు దిగితే సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ కన్వీనర్ ఎన్ కుశరాజు, చంద్రరావు, ఎన్ రాంబాబు, మరి చర్ల ప్రసాద్, యువకులు గ్రామస్తులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు ఇకలేరు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణ బాబు) (71) మంగళవారం ఉదయం హైదరాబాద్ లో కన్నుమూశారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల కింగ్ మేకర్‌గా కృష్ణ బాబు ఎదిగారు. ఎన్టీ రామారావు పిలుపుమేరకు రాజకీయాల్లో ప్రవేశించి కొవ్వూరు నియోజకవర్గం నుండి 1983,1985,1989, 1994,2004 సంవత్సరాలలో ఐదు పర్యాయాలు శాసనసభ్యుడుగా గెలిచి కొవ్వూరు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజాభిమానాన్ని సంపాదించుకుని ప్రజా నాయకుడిగా పేరు పొందారు. నిజాయితీతో నిస్వార్థంగా ప్రజాసేవ చేయడం వలన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తిరుగులేని నేతగా ఎదిగారు. కొవ్వూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో అనుచర గణాన్ని, అభిమానులు కలిగి జిల్లా రాజకీయాలను నాలుగు దశాబ్దాల పాటు శాసించారు. కొవ్వూరులో తాను గెలవడమే కాకుండా గోపాలపురం, పోలవరం నియోజకవర్గాల అభ్యర్థులు గెలుపులో కీలక పాత్ర పోషించారు. మెట్ట ప్రాంతంలోని ప్రతి నాయకుడు కార్యకర్త ఆయన మాట జమ దాటేవారు కాదు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జిల్లా పరిషత్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ ల ఎంపికల్లోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. ఆయన భార్య నాగమణి కొద్ది సంవత్సరాల క్రితం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. కుమారులు ఇద్దరు పరిశ్రమలు నిర్వహిస్తుండగా అల్లుడు రాజీవ్ కృష్ణ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ సలహాదారుడుగా ఉన్నారు. కృష్ణ బాబు భౌతిక కాయాన్ని హైదరాబాదు నుండి ఆయన సొంత గ్రామమైన దొమ్మేరుకు తీసుకురానున్నారు. ప్రజల సందర్శనార్థం ఆయన భౌతిక కాయాన్ని ఆయన నివాసం వద్ద ఉంచనున్నట్లు తెలిపారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కృష్ణ బాబు మృతి పట్ల హోం మంత్రి తానేటి వనిత, కొవ్వూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, ఉమ్మడి కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పార్టీలకు అతీతంగా తమ సంతాపాన్ని తెలిపారు.

ఘనంగా అసోసియేషన్ ఆఫ్ అలయెన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 106 కేబినెట్ ఇన్‌స్టలేషన్

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక బాలాజిచెరువు వద్దనున్న కాస్మోపాలిటన్ క్లబ్‌లో జిల్లా 106 కేబినెట్ ఇన్‌స్టలేషన్ కార్యక్రమం మంగళవారం జిల్లా గవర్నరు వనుం శ్రీనివాసరావు సభాధ్యక్షులుగా ఘనంగా జరిగింది. మనమంతా కాన్ఫరెన్స్ పేరు మీద జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలై డి.బి.జి.శాస్త్రి కేబినెట్ కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు.ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై సి.బాలచంద్రన్ మాట్లాడుతూ సభ్యులందరూ కలసి జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. జిల్లా పిన్ రిలీజ్ చేసారు. పూర్వపు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై బి.తిరుపతిరాజు కొత్తకబ్బులను ప్రారంభించారు. రౌతలపూడి మరియు పిఠాపురం క్లబ్బులు ప్రారంభించారు. లైఫ్ మెంబర్షిప్‌లు చెల్లించిన మెంబెర్స్‌ని అభినందించారు. మినిధైరెక్టరీ రిలీజ్ చేసారు. ఇంటర్నేషనల్ అడ్వైసర్ డా.చప్పిడి వెంకటేశ్వర్‌రావు ప్రోగ్రాం ఛైర్మెన్‌గా వ్యవహరించారు. పూర్వపు గవర్నరు కొవ్వూరి మునిరెడ్డి కాన్ఫరెన్స్ ఛైర్మెన్‌గా స్వాగతం పలికారు.

కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ట్రెజర్ ర్ కే.రాజేశ్వర్ రావు,ఇంటర్నేషనల్ డైరెక్టర్ఎం.శిరీష, మల్టిపుల్ ఛైర్మెన్ కే.రాజేంద్రప్రసాద్, కే.బుచ్చిరాం, కొయ్యన కుమారి, దిలీప్ కుమార్ సదానాని, ఆర్.రవిశంకర్ పట్నాయక్, కేబినెట్ సెక్రటరీ కిరణ్, కేబినెట్ ట్రజరర్ డా.కృష్ణప్రసాద్, జిల్లా చైర్మన్ రవిశంకర్ పట్నాయక్, పి.ఆర్.ఒ. దిలిపికుమార్ సధనానీ, జిల్లా చైర్మన్ ఆశ సదనాని, లక్ష్మా వతి, సుమ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలు నిఘా వర్గాల వైఫల్యమే

- బొంతా ఆరోపణ

గోపాలపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మాక చర్యలకు నిఘా వర్గాల వైఫల్యమే కారణం అని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా శ్యామ్ రవిప్రకాష్ పేర్కొన్నారు. తదానంతర జరిగిన బదిలీలు వివక్ష పూరితంగా జరిగాయని అన్నరు. రాష్ట్రంలో ఎక్కడ అవాంచనీయ సంఘటన జరిగి దానికి ఎస్సీ, ఎస్టీ అధికారులు బలివుతున్నారని మండిపడ్డారు. మార్చిలో ఎన్నికల కమిషన్ బదిలీ చేసిన నాలుగురిలో ముగ్గురు ఎస్సీ,ఎస్టీ లేనని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ని మార్చడానికి కారణాలను బహిర్గతం చేయాలన్నారు. శాంతిభద్ర తలు ఎలక్షన్ కమిషన్ చేతులో వుంటాయని వాటికి కలెక్టర్ లను ఎందుకు బలి చేస్తారని ప్రశ్నించరు. శివశంకర్ ను తిరిగి పల్నాడు జిల్లా కలెక్టర్ గా నియమించాలని రవిప్రకాష్ డిమాండ్ చేసారు.

ఓట్ల లెక్కింపులో రిటర్నింగ్ అధికారుల కీలక పాత్ర

భీమవరం,మేజర్ న్యూస్: జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపులో రిటర్నింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల సంయుక్తంగా కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు,బందోబస్తు, తదితర ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి మొబైల్‌ఫోన్ మాత్రమే కౌంటింగ్‌హాల్‌లోకి తీసుకుని వెళ్ళే అవకాశం ఉందని,వాటి ద్వారా రౌండ్‌లవారీగా సమాచారం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. పరిశీలకుల గదిలో, ఫోన్, ఫ్యాక్స్, ఇంటర్నెట్, టీవీ, ప్రోటోక